इस पुस्तिका में **20** मुद्रित पृष्ठ हैं।
This Booklet contains **20** printed pages.

# MVD18–II

परीक्षा पुस्तिका संख्या
Test Booklet No.

LANG. CODE
**18**

**प्रश्न-पत्र—II / PAPER—II**
**तेलुगु भाषा परिशिष्ट / TELUGU LANGUAGE SUPPLEMENT**
**भाग IV & V / PART IV & V**

परीक्षा पुस्तिका संकेत
**Test Booklet Code**

**M**

**इस परीक्षा पुस्तिका को तब तक न खोलें जब तक कहा न जाए।**
**Do not open this Test Booklet until you are asked to do so.**
**इस परीक्षा पुस्तिका के पिछले आवरण (पृष्ठ संख्या 20) पर दिए गए निर्देशों को ध्यान से पढ़ें।**
**Read carefully the Instructions on the Back Cover (Page No. 20) of this Test Booklet.**

**तेलुगु में निर्देशों के लिए इस पुस्तिका के पृष्ठ संख्या 2 व 19 देखें।**
**For Instructions in Telugu, see Page Nos. 2 and 19 of this Booklet.**

## परीक्षार्थियों के लिए निर्देश :

1. यह पुस्तिका मुख्य परीक्षा पुस्तिका का एक परिशिष्ट है, उन परीक्षार्थियों के लिए जो **या** तो भाग—IV (भाषा—I) **या** भाग—V (भाषा—II) **तेलुगु** भाषा में देना चाहते हैं, लेकिन **दोनों नहीं**।
2. परीक्षार्थी भाग I, II, III के उत्तर मुख्य परीक्षा पुस्तिका से दें और भाग IV व V के उत्तर उनके द्वारा चुनी भाषाओं से।
3. अंग्रेजी व हिन्दी भाषा पर प्रश्न मुख्य परीक्षा पुस्तिका में भाग—IV व भाग—V के अन्तर्गत दिए गए हैं। भाषा परिशिष्टों को आप अलग से माँग सकते हैं।
4. इस पृष्ठ पर विवरण अंकित करने एवं उत्तर-पत्र पर निशान लगाने के लिए **केवल काले/नीले बॉलपॉइंट पेन** का प्रयोग करें।
5. इस भाषा पुस्तिका का **संकेत M** है। यह सुनिश्चित कर लें कि इस भाषा परिशिष्ट परीक्षा पुस्तिका का संकेत, उत्तर-पत्र के **पृष्ठ-2** एवं मुख्य परीक्षा पुस्तिका पर छपे संकेत से मिलता है। अगर यह भिन्न हो, तो परीक्षार्थी दूसरी भाषा परिशिष्ट परीक्षा पुस्तिका लेने के लिए निरीक्षक को तुरन्त अवगत कराएँ।
6. इस परीक्षा पुस्तिका में **दो** भाग IV और V हैं, जिनमें **60** वस्तुनिष्ठ प्रश्न हैं तथा प्रत्येक 1 अंक का है :

   भाग—IV : भाषा—I (तेलुगु) (प्रश्न सं॰ 91–120)
   भाग—V : भाषा—II (तेलुगु) (प्रश्न सं॰ 121–150)
7. भाग—IV में भाषा—I के लिए 30 प्रश्न और भाग—V में भाषा—II के लिए 30 प्रश्न दिए गए हैं। इस परीक्षा पुस्तिका में केवल तेलुगु भाषा से सम्बन्धित प्रश्न दिए गए हैं। **यदि भाषा—I और/या भाषा—II में आपके द्वारा चुनी गई भाषा(एँ) तेलुगु के अलावा है/हैं, तो कृपया उस भाषा वाली परीक्षा पुस्तिका माँग लें। जिन भाषाओं के प्रश्नों के उत्तर आप दे रहे हैं वह आवेदन-पत्र में चुनी गई भाषाओं से अवश्य मेल खानी चाहिए।**
8. **परीक्षार्थी भाग—V (भाषा—II) के लिए, भाषा सूची से ऐसी भाषा चुनें जो उनके द्वारा भाषा—I (भाग—IV) में चुनी गई भाषा से भिन्न हो।**
9. रफ़ कार्य परीक्षा पुस्तिका में इस प्रयोजन के लिए दी गई खाली जगह पर ही करें।
10. सभी उत्तर केवल OMR उत्तर-पत्र पर ही अंकित करें। अपने उत्तर ध्यानपूर्वक अंकित करें। उत्तर बदलने हेतु श्वेत रंजक का प्रयोग निषिद्ध है।

## *Instructions for Candidates* :

1. This Booklet is a Supplement to the Main Test Booklet for those candidates who wish to answer **EITHER** Part—IV (Language—I) **OR** Part—V (Language—II) in **TELUGU** language, but **NOT BOTH**.
2. Candidates are required to answer Parts I, II, III from the Main Test Booklet and Parts IV and V from the languages chosen by them.
3. Questions on English and Hindi languages for Part—IV and Part—V have been given in the Main Test Booklet. Language Supplements can be asked for separately.
4. Use **Black/Blue Ballpoint Pen only** for writing particulars on this page/marking responses in the Answer Sheet.
5. The CODE for this Language Booklet is **M**. Make sure that the CODE printed on **Side-2** of the Answer Sheet and on your Main Test Booklet is the same as that on this Language Supplement Test Booklet. In case of discrepancy, the candidate should immediately report the matter to the Invigilator for replacement of the Language Supplement Test Booklet.
6. This Test Booklet has **Two** Parts, IV and V, consisting of **60** Objective-type Questions and each carrying 1 mark :

   Part—IV : Language—I (Telugu) (Q. Nos. 91–120)
   Part—V : Language—II (Telugu) (Q. Nos. 121–150)
7. Part—IV contains 30 questions for Language—I and Part—V contains 30 questions for Language—II. In this Test Booklet, only questions pertaining to Telugu Language have been given. **In case, the language(s) you have opted for as Language—I and/or Language—II is a language other than Telugu, please ask for a Test Booklet that contains questions on that language. The languages being answered must tally with the languages opted for in your Application Form.**
8. **Candidates are required to attempt questions in Part—V (Language—II) in a language other than the one chosen as Language—I (Part—IV) from the list of languages.**
9. Rough work should be done only in the space provided in the Test Booklet for the same.
10. The answers are to be recorded on the OMR Answer Sheet only. Mark your responses carefully. No whitener is allowed for changing answers.

परीक्षार्थी का नाम (बड़े अक्षरों में) : ______________________
Name of the Candidate (in Capital letters)

अनुक्रमांक (अंकों में) : ______________________
Roll Number (in figures)

(शब्दों में) : ______________________
(in words)

परीक्षा-केन्द्र (बड़े अक्षरों में) : ______________________
Centre of Examination (in Capital letters)

परीक्षार्थी के हस्ताक्षर : ______________ निरीक्षक के हस्ताक्षर : ______________
Candidate's Signature Invigilator's Signature

Facsimile Signature Stamp of Centre Superintendent ______________________

ఈ చిన్న పుస్తకములో **20** పుటలు కలవు. **MVD18–II** పరీక్ష పుస్తక సంకేతం

LANG. CODE **18**

ప్రశ్న పత్రం—**II**

# తెలుగు భాష సప్లిమెంట్

## భాగము IV మరియు V

**M**

మిమ్మల్ని ఈ చిన్న పుస్తకము తెరవమని చెప్పే వరకు తెరవవద్దు.

ఈ పరీక్ష చిన్న పుస్తకము వెనక పేజీ (పేజీ **19** మరియు **20**)లో ఇచ్చిన సూచనలను జాగ్రత్తగా చదవండి.

పరీక్షార్థులకు సూచనలు :

**1.** ఏ పరీక్షార్థి భాగము IV (భాష I) లేక భాగము V (భాష II), తెలుగు భాషలో ఇవ్వదలచినారో కానీ రెండింటిలోనూ కాదో వారి కొరకు ఈ చిన్న పుస్తకము ముఖ్య పరీక్ష చిన్న పుస్తకము యొక్క ఒక భాగము.

**2.** పరీక్షార్థి భాగము I, II, IIIలకు సమాధానములను ముఖ్య పరీక్ష పుస్తకము నుంచి మరియు భాగము IV మరియు V ల సమాధానములను వారు ఎంపిక చేసుకొన్న భాషలో ఇవ్వాలి.

**3.** ఇంగ్లీషు మరియు హిందీ భాషల్లో ప్రశ్నలు ముఖ్య పరీక్ష పుస్తకములో భాగము IV మరియు భాగము V లో ఇవ్వబడినవి. భాష సప్లిమెంటును వేరుగా అడిగి తీసుకొనవచ్చును.

**4.** ఈ పేజీలో వివరణ ఇచ్చినపుడు మరియు జవాబు గుర్తు పెట్టినపుడు, తప్పక కేవలం నలుపు/నీలం రంగు గల బాల్ పాయింటు పెన్నును మాత్రమే ఉపయోగించాలి.

**5.** ఈ భాష పుస్తక సంకేతం **M.** జవాబు పత్రాలలో సైడ్–2 పేజీలో కూడా ఈ సంకేతం, ఉన్నదో లేదో సరిచూడండి. మరియు పరీక్ష పుస్తక సంఖ్య, జవాబు పత్రాలలో గల పరీక్ష పుస్తక సంఖ్య సరిచూడండి. తేడా ఉన్నట్లయిన వెంటనే పరీక్షాధికారికి ఫిర్యాదు చేయండి. ప్రశ్న పత్రాలను, జవాబు పత్రాలను మార్చు చేయించు కొనడం తప్పనిసరి.

**6.** ఈ ప్రశ్న పత్రములో రెండు భాగాలు, IV మరియు V ఇందులో విషయాశ్రయ రకం (అబ్జెక్టివ్ టైప్) 60 ప్రశ్నలున్నాయి. ప్రతి ప్రశ్నకు 1 మార్కు కేటాయించడమైనది:

భాగం—IV : భాష—I (తెలుగు) (ప్రశ్న 91 నుండి ప్రశ్న 120 వరకు)

భాగం—V : భాష—II (తెలుగు) (ప్రశ్న 121 నుండి ప్రశ్న 150 వరకు)

**7.** భాగం IV భాష I లో 30 ప్రశ్నలు మరియు భాగం V భాష II లో 30 ప్రశ్నలు కలవు. ఈ పరీక్ష పుస్తకములో తెలుగు భాషకు సంబంధించిన ప్రశ్నలు మాత్రమే ఇవ్వబడినవి. మీరు ఎంపిక చేసుకొన్న భాషలలో, భాష I మరియు/లేక భాష II భాష తెలుగు భాష కన్నా వేరైనది అయితే, దయచేసి ఆ భాషలో ప్రశ్నలు గల పరీక్ష పుస్తకము కొరకు అడిగి తీసుకోండి. మీరు జవాబు వ్రాసిన భాష మరియు అప్లికేషను ఫార్మ్‌లో ఎంపిక చేసుకొన్న భాష ఒకటే అయి ఉండాలి.

**8.** పరీక్షార్థి భాగము V (భాష II) లోని ప్రశ్నలను (భాగము IV లో) ఎంపిక చేసుకొన్న భాష I (భాగము IV లో) భాషల జాబితాలో గల భాష కన్నా భిన్నమైనదిగా ఉండవలెను.

**9.** చిత్తు పని (రఫ్ వర్కును) పరీక్ష పుస్తకములో దాని కొరకు కేటాయింపబడిన స్థలములోనే చేయవలెను.

**10.** జవాబులు OMR జవాబు పుస్తకములోనే వ్రాయవలెను. మీ జవాబులను జాగ్రత్తగా గుర్తించండి. జవాబులను మార్చుటకు వైట్నర్ వాడుట నిషేధము.

పరీక్షార్థి పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి క్రమ సంఖ్య (అంకెలలో) : ____________________

(అక్షరాలలో) : ____________________

పరీక్షా కేంద్రం పేరు (పూర్తిగా పెద్ద అక్షరాలలో) : ____________________

పరీక్షార్థి చేవ్రాలు (సంతకం) : ____________ పర్యవేక్షకుని చేవ్రాలు (సంతకం) ____________

Facsimile signature stamp of Centre Superintendent ____________________

అభ్యర్థులు తెలుగును భాష–**I** గా ఎంచుకుని వున్నట్లయితే భాగము –**IV** లోని (ప్రశ్న సంఖ్య **91–120** లకు) సమాధానాలు రాయాలి.

Candidates should attempt the questions from **Part–IV (Q. Nos. 91–120)**, if they have opted **TELUGU** as **Language–I** only.

# Part—IV / భాగము - IV

# Language—I / భాష - I

# Telugu / తెలుగు

అభ్యర్థులు తెలుగును భాష–I గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–IV లోని (ప్రశ్న సంఖ్య **91–120**) లకు సమాధానాలు రాయాలి.

సూచనలు : ఈ క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి **(91–105)** :

**91.** భాషా బోధనలో వెనుకబడిన విద్యార్థుల కోసం అనుసరించవలసిన ఉత్తమ శిక్షణ వ్యూహం

(1) వైయక్తిక బోధన

(2) సామూహిక బోధన

(3) జట్టు (Peer) బోధన

(4) పైవన్నియు

**92.** భాషా బోధనలో లక్ష్యానుశీలన, మూల్యాంకన కోసం క్రింది వానిలో ఏది తప్పనిసరిగా ఉండాలి?

(1) లక్ష్యం మరియు విమర్శనాత్మక

(2) సమగ్ర మరియు వ్యవహారాత్మక విశ్లేషణ

(3) నమ్మకమైన మరియు విలువైన విశ్లేషణ

(4) పైవన్నియు

**93.** క్రింది వానిలో ఒకటి భాషా బోధనా లక్ష్యం కాదు

(1) ఆలోచనల ముద్రణ

(2) భాషను అర్థం చేసుకోవడం

(3) రచనలో నైపుణ్యం

(4) సృజనాత్మకత

**94.** భాషా నైపుణ్యాలను ప్రతిపాదించే సందర్భంలో క్రింది వానిలో ఏ ప్రకటన సరియైనది కాదు?

(1) భాషా నైపుణ్యాల అభివృద్ధిలో సాధన కంటే భాషా సూత్రాలు చాల ముఖ్యమైనవి.

(2) శ్రవణం, మాట్లాడడం, పఠనం, లేఖనం అనే క్రమంలోనే పిల్లలు నేర్చుకుంటారు.

(3) పఠనం, లేఖనం వంటి నైపుణ్యాలను పాఠశాలలో తప్పనిసరి చెయ్యాలి.

(4) భాషలోని నాలుగు నైపుణ్యాలు ఒకదానితో ఒకటి ముడిపడి ఉన్నాయి.

**95.** "వ్యాకరణం తెలియకపోయినా, పిల్ల భాషను త్వరగా నేర్చుకుంటుంది" అని ఎవరు చెప్పారు?

(1) పతంజలి మహర్షి

(2) లార్డ్ స్వీట్ (Lord Sweet)

(3) లార్డ్ మెకాలె (Lord Macaulay)

(4) జీన్ పియాజెట్ (Jean Piaget)

**96.** మీరు బోధించే సమయంలో, మీ తరగతి విద్యార్థులు కష్టతరమైన సందేహాలను, ప్రశ్నలను అడగవచ్చు. అటువంటి పరిస్థితులలో మీరు ఏం చేస్తారు?

(1) ముందుగానే సిద్ధపడి తరగతికి వెళతారు. అడిగిన వెంటనే వారి సందేహాలను నివృత్తి చేసి, ప్రశ్నలకు సమాధానాలు చెప్తారు.

(2) వారి ప్రశ్నలను, సందేహాలను వ్రాసుకొని మరుసటి రోజు వాటిని నివృత్తి చేస్తారు.

(3) వారితో పుస్తక పఠనం చేయించి, వారితో చర్చించిన తరువాత సందేహాలను నివృత్తి చేసి, ప్రశ్నలకు సమాధానాలు చెబుతారు.

(4) తరగతిలో క్రమ శిక్షణగా ఉంచడానికి అటువంటి విద్యార్థులను నిరుత్సాహపరుస్తారు.

**97.** పరీక్ష కొరకు అతి త్వరగా చదవడం (Cramming) వలన విద్యార్థులు ఎటువంటి నష్టాన్ని పొందుతారు?

(1) వారి మేధస్సు అభివృద్ధి చెందదు.

(2) వారు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోతారు.

(3) వారు తరగతిలో బోధన నుండి దూరం అవుతారు.

(4) వారు నిజమైన ఆలోచనలను చేయలేరు.

**98.** ప్రేరణ పద్ధతిలో భాషా బోధన చేయడం వలన కలిగే ప్రయోజనంలో ఇది ఒకటి

(1) విద్యార్థులు ఇంటిపని చేయవలసిన అవసరం లేదు.

(2) పరీక్షల కొఱకు అతి త్వరగా చదివే అలవాటు విద్యార్థులలో అభివృద్ధి చెందదు.

(3) తరగతిలో క్రమ శిక్షణ నిర్వహింపబడుతుంది.

(4) విద్యార్థులు తక్కువ వ్యవధిలో ఎక్కువ (మరింత) నేర్చుకుంటారు.

**99.** భావ వ్యక్తీకరణ మరియు అభిప్రాయాలను ఈ క్రింది విధంగా తెలియజేయడానికి భాష ఒక ఉత్తమ మాధ్యమం

(1) ప్రచారం

(2) సేకరణ

(3) మార్పిడి

(4) పైవన్నియు

**100.** ఒక భారతీయ బాలుడు/బాలిక ఇది నేర్చుకోవాల్సిన అవసరం ఉంది

(1) మాతృభాష

(2) మాతృభాషతో పాటు ప్రాంతీయ భాష

(3) మాతృభాషతో పాటు ఆంగ్లము

(4) ఏవైనా మూడు భాషలు

**101.** చేర్చుకోబడిన తరగతిలో భాషా బోధనలో అనేక సవాళ్ళలో ఇది ఒక సవాల్

(1) భాషను నేర్చుకోవడానికి సరియైన వాతావరణాన్ని కల్పించ లేకపోవడం

(2) సరియైన అభ్యాస ఉపకరణాలు లేకపోవడం

(3) విద్యార్థుల సామర్థ్యంలో అసమానత

(4) అందరు విద్యార్థులలో ఒకే రకమైన ఆసక్తి లేకపోవడం

**102.** క్రింది వానిలో ఏ జ్ఞాన సముపార్జన, మాతృభాషలో బోధన లక్ష్యం కాదు?

(1) భాషా మూలాలలో తగినంత జ్ఞానం పొందడం

(2) వివిధ విషయాలలో జ్ఞానం

(3) ఉచ్ఛారణలో జ్ఞానం

(4) వివిధ రకాలైన భాషా రచనలలో జ్ఞానం

**103.** క్రింది వానిలో బోధన పద్ధతి ఏది?

(1) ఎంపిక పద్ధతి

(2) ఔత్సాహిక పద్ధతి

(3) ప్రేరణాత్మక పద్ధతి

(4) పైవన్నియు

**104.** భాషా బోధనలో దృశ్య-శ్రవణ పరికరాలు దీనికి ఉపయోగ పడతాయి

(1) సరియైన ఉచ్ఛారణ

(2) సరియైన పద్ధతిలో వ్రాయడం

(3) సరియైన పఠనం

(4) పైవేవీ కావు

**105.** అవశేష బోధన (Remedial Teaching) పద్ధతి వలన ఇది జరుగుతుంది

(1) ఇది సమస్యలను గుర్తించడంలో కష్టస్థాయిని పెంచుతుంది.

(2) సమస్యల పరిష్కారాన్ని విజయవంతం చేస్తుంది.

(3) సమస్యలను చూపుతుంది.

(4) సమస్యలపై భాషా సూత్రాల జ్ఞానాన్ని ఇస్తుంది.

సూచన : ఈ క్రింద ఇవ్వబడిన కవితని చదివి ఇవ్వబడిన ప్రశ్నల (106–111) సరియైన సమాధానాలు రాయండి :

''అరయన్ శంతను పుత్రుపై విదురుపై నక్రూరుపై గుజ్జపై
నరుపై ద్రౌపదిపై గుచేలునిపయిన్ నందప్రజశ్రేణిపై
బరగంగల్గు భవత్కృపారసము నాపై గొంత రానిమ్ము నీ
చీరణాబ్జంబులు నమ్మినాను జగదీశా ! కృష్ణ ! భక్త ప్రియా

**106.** పై పద్యమునందు గల భక్తి

(1) కృష్ణభక్తి

(2) శివభక్తి

(3) రామభక్తి

(4) విష్ణుభక్తి

**107.** చరణాబ్జంబులు అనే పదంలో గల సంధి

(1) సవర్ణదీర్ఘ సంధి

(2) త్రిక సంధి

(3) ఆమ్రేడిత సంధి

(4) గుణ సంధి

**108.** ''నరుపై'' అనే పదానికి అర్థం

(1) మానవుడు

(2) అర్జునుడు

(3) నరము

(4) ఏదీ కాదు

**109.** ''చరణాబ్జములు'' అను పదానికి అర్థం

(1) పాదపద్మములు

(2) పద్మముల వంటి కన్నులు

(3) తావరల వంటి చేతులు

(4) పద్మము వంటి ముఖము

**110.** పై పద్యమునందు గల ఛందస్సు

(1) ఉత్పలమాల

(2) శార్దూలము

(3) మత్తేభము

(4) చంపకమాల

**111.** పై పద్యము ఏ కావ్యములోనిది?

(1) కృష్ణ శతకము

(2) సర్వేశ్వర శతకము

(3) చతుర్వేద సారము

(4) వేమన శతకము

సూచనలు : ఈ క్రింద ఇవ్వబడిన అంశాన్ని చదివి **112** నుంచి **120** వరకు వున్న ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి :

విదేశీ యాత్రికులు చెప్పిన దానిని బట్టి కుతుబ్‌షాహీల రాజ్యం చాల సంపన్నమైనది. 1618-22లలో మచిలీపట్నంలో బ్రిటిష్ ఈస్టిండియా కంపెనీ ఉద్యోగిగా ఉన్న విలియం మెత్‌వోల్డ్ చాలా ప్రదేశాలలో ఒక్క పంటే పండినా రెండుమూడు పంటలు పండే చోట్లు కూడా ఉన్నాయనీ ఫలవంతమైన దేశమనీ, అన్ని వస్తువులూ చౌకగా సమృద్ధిగా దొరుకుతాయనీ వ్రాశాడు. పన్నెండు పెన్నీలిస్తే ఎనిమిది కోళ్ళు ఇస్తారు. పది పెన్నీలకి గొర్రెకాని, మేకగాని, 18 పెన్నీల నుంచి 2 షిల్లింగుల వరకు మంచి పంది.

1665లో గోల్కొండ రాజ్యంలో ఉన్న ఫ్రెంచి యాత్రికుడు ''టావెర్నియర్'' దేశంలో ధాన్యం, బియ్యం, పశువులు, గొర్రెలు, కోళ్ళు ఇతర జీవితావసర వస్తువులు సమృద్ధిగా ఉన్నాయన్నాడు. దేశంనిండా చెరువులున్నాయని, అవి ఎత్తు ప్రదేశంలో ఉండడం చేత అడ్డంగా గేట్టు పోస్తే నీరు నిలబడుతుందని, వాని క్రింద కాలువల ద్వారా పొలాలకు నీరు పారిస్తారనీ రాశాడు.

17వ శతాబ్దంలో బంగాళాఖాతం గల ప్రదేశాలలో 'బౌరే' అను బ్రిటుషు వర్తకుడు ''జింగాలీ కోస్తా ప్రపంచంలోకే అతి సారవంతమైన దేశం'' అని అన్నాడు. ఈ దేశపు సంపద చూసే క్రిస్టియన్ దేశాల వారు ఇక్కడ స్థిరపడి, వర్తకం చేసుకుంటున్నారన్నాడు. ''జనసమ్మర్ధం గల దేశం ఏవో కొన్ని ఖనిజాలు తప్ప అవసరమైనవన్నీ ఉన్నాయి'' అన్నాడు.

1608-14 మధ్య నిజాం పట్నంలో డచ్ వారి కాలపులో ఉన్న ఒక అజ్ఞాతి లేఖకుడు కోస్తామండలంలో సహజ సంపదలు అధికం అన్నాడు. అందుచేత కోస్తా పొడుగు నుంచీ ధాన్యం, జొన్నలు, పప్పులు, వెన్న, నూనె తీసుకుని తొట్టి పడవలు దుగరాజు పట్నం, అర్మగాన్, పులికాట్, మైలాపూర్, కోవలం, గునువోడే, తేవారుపట్నం, పోర్టోలోనో, ఆత్రెజనం పట్నం మొదలయిన చోట్లకు పోతుంటాయన్నాడు.

1667 కుతుబ్‌షాహి రాజ్యంలో ఉన్న ''తెవెనా'' అనే ఫ్రెంచి వైద్యుడు మచిలీపట్నం మంచి వాణిజ్య కేంద్రం అనీ, సన్నబట్టలు అక్కడి నుంచి చాల ఎక్కువగా ఎగుమతి అవుతాయని అన్నాడు.

**112.** గోల్కొండ రాజ్యం సందర్శించిన ఫ్రెంచి యాత్రికుడు

(1) టావెర్నియర్

(2) కుతుబ్‌షాహీ

(3) బౌరే

(4) తెవెనా

**113.** ''జింగాలీ కోస్తా ప్రపంచంలోకే అతి సారవంతమైన దేశం'' అని అన్నాడు

(1) తెవెనా

(2) బౌరే

(3) సి.పి. బ్రౌన్

(4) విలియమ్ మెత్‌వోల్ట్

**114.** 'తెవెనా' అనే ఫ్రెంచి వైద్యుడు మచిలీపట్నం సందర్శించిన సంవత్సరం

(1) 1608-14

(2) 1667

(3) 1618

(4) 1665

**115.** మచిలీపట్నంలో ఈస్టిండియా కంపెనీ ఉద్యోగిగా ఉన్నదెవరు?

(1) విలియమ్ మెత్‌వోల్డ్

(2) టావెర్నియర్

(3) తెవెనా

(4) బౌరే

**116.** ఫ్రెంచి వర్తకు బంగాళా ఖాతం గల ప్రదేశాన్ని సందర్శించిన సంవత్సరం

(1) 17వ శతాబ్దం

(2) అజ్ఞాత సంవత్సరం

(3) 1665

(4) 1608

**117.** మచిలీపట్నం నుంచి "సన్నబట్టలు" ఎగుమతి అవుతాయని అన్నదెవరు?

(1) టావెర్నియర్

(2) జింగాలీ

(3) తెవెనా

(4) బౌరే

**118.** గోల్కొండలో ఫ్రెంచి యాత్రికుడు ఉన్న సంవత్సరం

(1) 1665

(2) 1618-22

(3) 1608

(4) 1667

**119.** "జన సమ్మర్థం గల దేశం ఏవో కొన్ని ఖనిజాలు తప్ప అవసరమైనవన్నీ ఉన్నాయి" అని చెప్పినవాడు

(1) తెవెనా

(2) బౌరే

(3) అజ్ఞాత వర్తకుడు

(4) టావెర్నియర్

**120.** నిజాం పట్నంలో అజ్ఞాత లేఖకుడు ఏ సంవత్సరంలో ఉన్నాడు?

(1) 1608-14

(2) 1667

(3) 1618-22

(4) 1665

అభ్యర్థులు తెలుగును భాష–**II** గా ఎంచుకుని వున్నట్లయితే భాగము –**V** లోని (ప్రశ్న సంఖ్య **121–150** లకు) సమాధానాలు రాయాలి.

Candidates should attempt the questions from **Part–V (Q. Nos. 121–150)**, if they have opted **TELUGU** as **Language–II** only.

# Part—V / భాగము – V

## Language—II / భాష – II

## Telugu / తెలుగు

అభ్యర్థులు తెలుగును భాష–II గా ఎంచుకుని వున్నట్లయితే భాగము–V లోని ప్రశ్న సంఖ్య **121–150** లకు సమాధానాలు రాయాలి.

సూచనలు : ఈ క్రింది ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి **(121–135)** :

**121.** వివిధ స్థాయిలలో విద్యార్థులు గల తరగతిలో సాధారణంగా ఈ క్రింది విషయంలో ఎక్కువ తప్పులు చేస్తారు

(1) చదవడం

(2) రాయడం

(3) మాట్లాడడం

(4) పైవన్నీ

**122.** "వ్యాకరణం ప్రవర్తనాత్మక మరియు సిద్ధాంతపరమైనది." ఈ ప్రకటన ఎంతవరకు అంగీకారము?

(1) సంపూర్ణ అంగీకారం

(2) పాక్షిక అంగీకారం

(3) అంగీకారము కాదు

(4) అంగీకరించవచ్చు లేదా అంగీకరించకపోవచ్చు

**123.** ప్రాథమిక లేదా ద్వితీయ స్థాయిలలో ఉన్న విద్యార్థులలో భాషపై ఆసక్తిని మరింతగా పెంచడానికి ఇది అవసరము

(1) పుస్తకాల పఠనం చేయమని విద్యార్థులకు చెప్పవచ్చు.

(2) అనేకసార్లు విద్యార్థులకు మౌఖికంగా వివరించాలి.

(3) విద్యార్థులకు వింటూ రాయడం నేర్పించాలి.

(4) విద్యార్థులలో వ్యాకరణ జ్ఞానాన్ని పెంపొందించాలి.

**124.** మౌఖికంగా ఇచ్చే ప్రదర్శన లేదా బోధన పద్ధతికి తగినది కాదు

(1) స్వరబద్ధమైన ప్రదర్శన

(2) పద్య పఠనం

(3) ముఖాముఖీగా ఇచ్చే ప్రదర్శన

(4) సంకేతభాష ద్వారా ఇచ్చే ప్రదర్శన

**125.** తల్లిపాలు ఎంత ముఖ్యమైనదో "మాతృభాషలో అభిజ్ఞాతకమైన అభివృద్ధి" అంతే ముఖ్యమైనది అని ఎవరు చెప్పారు?

(1) రాజర్షి టాండన్

(2) రాయబర్న్

(3) మహాత్మా గాంధి

(4) వివేకానంద

**126.** విద్యార్థులకు ఎక్కువ పట్టులేని భాషలో చేసే బోధన వలన ఇది జరుగుతుంది

(1) వాస్తవమైన ఆలోచన సాధ్యపడదు

(2) విద్యార్థులు పరీక్షల కొఱకు అతి త్వరగా చదవడం లేదా బట్టీకి అలవాటు పడతారు

(3) విద్యార్థులు చదువుపై ఆసక్తిని కోల్పోతారు

(4) పైవన్నియు

**127.** భాషా బోధనలో "భాషను అంతర్జాతీకకరణ చేయడం"లో ఈ అంశంలో ప్రాముఖ్యతను కలిగి ఉంటుంది

(1) వినడం మరియు రాయడం

(2) వినండం మాత్రమే

(3) చదవడం మాత్రమే

(4) రాయడం మాత్రమే

**128.** భాషా బోధనలో ఉపయోగించే పఠన సామగ్రికి ఇది పెద్ద సవాలుగా ఉంటుంది

(1) తక్కువ సమయంలో ఎక్కువ జ్ఞానాన్ని అందించగలిగాలి

(2) కష్టతరమైన అంశాలకు తగిన వివరణ ఉండాలి

(3) విద్యార్థుల దృష్టి, ఏకాగ్రత పాఠంపై ఉండేటట్లుగా చేయడం

(4) బోధించే ఉపాధ్యాయులకు సులభతరంగా ఉండటం

**129.** "తెలివైన విద్యార్థులు ఉపయోగించే పదజాలం మరియు ఉచ్ఛారణ మరింత బాగుంటాయి." అని చెప్పినది

(1) టెర్మాన్ (Terman)

(2) ఫిషర్ (Fisher)

(3) తాంబ (Thamba)

(4) పైవారందరు

**130.** పదాల అర్థాలను స్పష్టంగా చెప్పే ఆసక్తి కంటే ఇది ఉత్తమమైన పద్ధతి

(1) పదాలను వివరించడం

(2) నిఘంటువును పరిశీలించండి

(3) ఆపదాలను వాక్యాలలో ఉపయోగిస్తు, వాటి అర్థాన్ని అంచనా వేసే అవకాశాన్ని విద్యార్థులకు ఇవ్వడం

(4) భాషా బోధన ద్వారా పదాల అర్థాన్ని స్పష్టం చేయడం

**131.** ముద్రింపబడిన గ్రంథ సహాయం లేకుండా, ద్వితీయ భాషను నేర్చుకోవడానికి క్రింది వానిలో ఏది సహాయపడుతుంది?

(1) సహజ విధానం

(2) భాషను మాట్లాడే వారితో ఉండడం

(3) వ్యాకరణం అనువాద పద్ధతి

(4) పరిస్థితిని అనుసరించడం

**132.** తప్పుగా చదవడం అలవాటు కావడానికి ఇది ఒక కారణం

(1) బహుళ భాషా తత్త్వం

(2) ద్విభాషా తత్త్వం

(3) అతి రద్దీగా ఉన్న తరగతి

(4) చదువుతున్నప్పుడు కంటికి నిర్దేశనం చేయడానికి వాక్యం వెంబడి వేలును తీసుకుపోవడం

**133.** బోధన నేర్చుకోవడం ద్వారా ఏర్పడిన ఈ కష్టాన్ని పదజ్ఞాన పద్ధతి ద్వారా పరిష్కరింపబడుతుంది

(1) వాక్య నిర్మాణ క్రమంలో సహాయం

(2) సరియైన ఉచ్ఛారణ

(3) వివరణలో క్లిష్టతను పిల్లలు ఎదుర్కోరు

(4) పైవన్నియు

**134.** క్రింది వానిలో నైపుణ్య లక్ష్యాలతో సంబంధం లేనిది

(1) పఠనం

(2) లేఖనం

(3) శ్రవణం

(4) భాషలో ఆసక్తి

**135.** భాషా అభివృద్ధిని ప్రభావితం చేసే అంశం

(1) ఆరోగ్యం

(2) తెలివితేటలు

(3) వ్యక్తిగత భేదాలు

(4) పైవన్నియు

సూచనలు : ఈ క్రింద ఇవ్వబడిన అంశాన్ని చదివి **136** నుంచి **144** వరకు వున్న ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి :

క్రీ.శ. 1893 వరకు అశ్వఘోషుడు బౌద్ధ విదాంతిగానే పరిచితుడు గాని కవి కాదు. అతని జీవితకాలాన్ని నిర్ణయించడానికి రెండు ప్రధానమైన ఆధారాలున్నాయి. 1. అశ్వఘోషుని కావ్యం బుద్ధ చరిత్ర (క్రీ.శ. 414-421) కాలంలో, చీనా భాషలోకి అనువాదం చేయబడింది. ధర్మరక్ష లేక ధర్మక్షేమ లేక ధర్మాక్షరుడనే భారతీయ పండితుడు అనువాదం చేశాడు.

బుద్ధ చరిత్రలో బుద్ధుని జీవిత చరిత్ర గురించి చెప్పబడింది. ఇప్పుడు సంస్కృత భాషలో లభించే బుద్ధ చరిత్రలో 17 సర్గలున్నాయి. 17 సర్గలలో చివరి నాలుగు సర్గలు క్రీ.శ. 19వ శతాబ్దంలో అమృతానందుని చేత రచింపబడినవి. క్రీ.శ. 5వ శతాబ్దంలో చైనా భాషలోకి అనువాదం చేయబడిన బుద్ధ చరిత్రలో 28 సర్గలున్నాయి. బుద్ధుడు తల్లిగర్భంలో ప్రవేశించటం మొదలుకొని అతని పదనిర్మాణం వరకు కథ చెప్పబడింది. బుద్ధుని అవశేషాల కొరకు జరిగిన యుద్ధాలు, అశోకుని కాలంలో జరిగిన బౌద్ధ మహాసభలు కావ్యం చివర వర్ణింపబడ్డాయి. ఈత్సింగ్ బుద్ధ చరిత్ర బృహద్గ్రంథమని తెలిపాడు. క్రీ.శ. 7-8 శతాబ్దాలలో ఇది టిబెట్టు భాషలోకి అనువాదం చేయబడింది. చైనా టిబెట్టు భాషల్లోని బుద్ధ చరిత్రను ఆధారంగా తీసుకొని సంస్కృతంలో ఉన్న బుద్ధ చరిత్రను సమగ్రంగా రాయవచ్చు.

అశ్వఘోషుని తర్వాత చాలాకాలం వరకు సంస్కృత కవులెవ్వరు తెలియరావడం లేదు. అంటె దాదాపు 400 సంవత్సరాలు. ఇన్ని వందల సంవత్సరాలు కవులే పుట్టలేదని, కావ్యరచన జరగలేదని ఊహించడానికి కష్టంగా ఉంది. గుప్తుల రాజ్యారంభంతో హిందూ మతోద్ధరణ, దానితోబాటు సంస్కృత భాషోద్ధరణ కూడ జరిగినట్లున్నది. అశ్వఘోషునికి ముందు విదేశీయులైన శకుల దండయాత్రలతో సాహిత్య వ్యవసాయం వెనుకపట్టు పట్టిందని

మాక్స్‌ముల్లర్ అంటాడు. సంస్కృత భాష గుప్తుల కాలంలో పునరుజ్జీవితమైందని అతని అభిప్రాయం. కాళిదాసు గుప్తుల కాలం వాడని నమ్మిన మాక్స్‌ముల్లర్ గుప్తుల కాలం సంస్కృత సాహిత్య చరిత్రలో స్వర్ణయుగంగా భావించాడు. కాళిదాసును క్రీ.శ. 6వ శతాబ్దం వాడని మాక్స్‌ముల్లర్ అభిప్రాయం సమంజసంగా లేకున్నా గుప్తుల అధికార ప్రాబల్యానికి ముందు దేశం విదేశీయుల దండయాత్రలతో శాంతి సౌఖ్యాలు లేక, స్థిరమైన రాజులు లేక, సాహిత్య కృషి బాగా జరుగలేదేమో ఒకవేళ జరిగిన ఆ కావ్యాలు మనవరకు రాలేదేమో చెప్పలేము.

**136.** సాహిత్య వ్యవసాయం వెనుకపట్టు పట్టిందని చెప్పిందెవరు?

(1) మాక్స్‌ముల్లర్

(2) కాళిదాసు

(3) ఈత్సింగ్

(4) ఎవరూ కాదు

**137.** బుద్ధ చరిత్రను రచించింది

(1) కాళిదాసు

(2) అశ్వఘోషుడు

(3) బుద్ధుడు

(4) ఎవరూ కాదు

**138.** సంస్కృత భాషలో లభించే బుద్ధ చరిత్రలో ఎన్ని సర్గలున్నాయి?

(1) 17 సర్గలు

(2) 4 సర్గలు

(3) 25 సర్గలు

(4) 421 సర్గలు

**139.** 'బుద్ధ చరిత్ర'లోని 17 సర్గలలో చివరి నాలుగు సర్గలను ఎవరు రచించారు?

(1) అమృతానందుడు

(2) ఈత్సింగ్

(3) మాక్స్‌ముల్లర్

(4) అశ్వఘోషుడు

**140.** 'బుద్ధచరిత్ర' చైనా భాషలోకి ఏ శతాబ్దంలో అనువాదం చేయబడింది?

(1) క్రీ.శ. 5వ శతాబ్దం

(2) క్రీ.శ. 19వ శతాబ్దం

(3) క్రీ.శ. 7-8వ శతాబ్దాలలో

(4) క్రీ.శ. 17వ శతాబ్దం

**141.** 'బుద్ధ చరిత్ర'ను బృహద్గ్రంథమని తెలిపిన వ్యక్తి

(1) ఈత్సింగ్

(2) మాక్స్‌ముల్లర్

(3) ధర్మరక్ష

(4) ధర్మనందుడు

**142.** 'బుద్ధ చరిత్ర'ను టిబెట్టు భాషలోకి ఏ శతాబ్ధంలో అనువదింపబడింది?

(1) క్రీ.శ. 7-8వ శతాబ్ధాలు

(2) క్రీ.శ. 414-421

(3) క్రీ.శ. 19వ శతాబ్ధం

(4) క్రీ.శ. 5వ శతాబ్ధం

**143.** గుప్తుల కాలం సంస్కృత సాహిత్య చరిత్రలో స్వర్ణయుగంగా ఈ క్రిందివారు భావించారు

(1) అశ్వఘోషుడు

(2) అమృతానందుడు

(3) మాక్స్‌ముల్లర్

(4) ధర్మరక్ష

**144.** చైనా భాషలోకి అనువాదం చేయబడిన 'బుద్ధ చరిత్ర'లో గల సర్గలు

(1) 28 సర్గలు

(2) 17 సర్గలు

(3) 4 సర్గలు

(4) 29 సర్గలు

సూచనలు : ఈ క్రింద ఇవ్వబడిన అంశాన్ని చదివి **145** నుంచి **150** వరకు వున్న ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి :

పరజాతి ప్రభుత్వములో తన జాతీయతను కోల్పోయి తెలుగు జాతి జీవచ్ఛవముగా పడి ఉన్నట్టి తరుణమున ఉద్యోగము నిమిత్తం, మన దేశానికి వచ్చి, మన భాషావాఙ్మయాలను ప్రేమించి జాతిని జాగరూక మొనరించినవాడు సి.పి. బ్రౌన్. అతని అసలు పేరు చార్లెస్ ఫిలిప్ బ్రౌన్.

కలకత్తాకు చెందిన క్రైస్తవ మిషనరీ డేవిడ్ బ్రౌన్‌కు 1798 నవంబరు 10వ తేదీన సి.పి. బ్రౌన్ జన్మించాడు. తండ్రి ప్రోత్సాహంతో చిన్ననాట అనేక భారతీయ భాషలతో ప్రావీణ్యం పొంది, తండ్రి మరణించిన తరువాత 1812-17 వరకు లండన్ విద్యాభ్యాసం పూర్తి చేసుకుని మద్రాస్ చేరుకున్నాడు. అక్కడ కళాశాలలో 1817-20 వరకు శిక్షణ పూర్తి చేసుకొని, పిమ్మట కడప, మచలీపట్నం, రాజమండ్రి, గుంటూరు, చిత్తూరు ప్రాంతాలలో దండనాధికారిగా, ఆ తరువాత ప్రభుత్వ దుభాషి (Telugu Translator)గాను, పోస్టుమాష్టరు జనరల్ గాను, విద్యాసంఘం అధికారి (Senior Member of the College Board) గాను పనిచేసిన ఇతడు, తెలుగు భాషను నేర్చుకొని, అందులో పాండిత్యాన్ని సంపాదించి, స్వదేశానికి తిరిగి వెళ్ళేవరకు (1855) తెలుగు భాష, సారస్వతాలకు ఎనలేని సేవ చేశాడు. బ్రౌన్ నిఘంటువును రాశాడు. అంతేగాక చందో వ్యాకరణ గ్రంథాలు, వేమన పద్యాలు అనువాదం చేశాడు.

తెలుగులో పాశ్చాత్య పరిశోధన పద్ధతులకు, గ్రంథ పరిష్కరణ విధానానికి పునాది వేశాడు. మూలన పడిఉన్న తాళపత్ర గ్రంథం ప్రతులను సేకరించి, సరిచూచి, పాఠ భేదాలను నిర్ణయించి, కఠిన శబ్దాలకు వివరణను రాయించి ముద్రణకు సిద్ధం చేయించాడు. శబ్దార్థాలు, పదభావాల గురించి పండితులలో ఏకాభిప్రాయము

కుదరనపుడు వారి అభిప్రాయాలనన్నింటిని క్రోఢీకరించి వ్యాఖ్యలలో చేర్చించాడు, కొన్నింటికి తానే స్వయంగా వివరణ రాశాడు.

బ్రౌనుకు చిన్నతనం నుండే విమర్శనా దృక్పథం అలవడింది. అతడు ఇంగ్లండు వెళ్ళినపుడు షేక్స్పియర్ టెంపెస్ట్ నాటకమునందు డ్రెడెన్ చేసిన మార్పులను చూసి, వాటిని ఖండించి, ఆ మార్పులను తొలిగించుటకు ప్రదర్శకులను కోరడంతో వారు ఆ మార్పులను చేశారు. తెలుగు భాషా సాహిత్యాలపై కూడ నాటి ఆంగ్ల పత్రికలలో అతడు వ్యాసాలు రాశాడు. వీరశైవ సాహిత్యంపై వ్రాసిన వ్యాసాలలో జంగాల ఆచార వ్యవహారాలు, వారి సాహిత్యం గురించి చర్చించాడు. శైవ కావ్యాలలో పిడుపర్తి సోమనాథ కవి 'ప్రభులింగ లీలలు' ఉత్తమమైనదిగా అతడు భావించాడు. వేమన పద్యాల అనువాదం Theverses of Vemana - 1829, వసు చరిత్ర టీక 1844, తాతాచార్యుల కథలు 1855, The prosody of Telugu & Sanskrit Languages 1827లో రచించాడు. చివరకు స్వదేశానికి తిరిగి వెళ్ళి, లండన్ విశ్వవిద్యాలయంలో 1884 డిశంబరులో మరణించాడు.

**145.** సి.పి. బ్రౌన్ ఏ సంవత్సరంలో జన్మించాడు?

(1) 1812-17

(2) 1817

(3) 1798

(4) 1884

**146.** వేమన పద్యాలను ఎవరు అనువాదం చేశారు?

(1) సి.పి. బ్రౌన్

(2) డేవిడ్ బ్రౌన్

(3) చిన్నయ సూరి

(4) కేతన

**147.** సి.పి. బ్రౌన్ "లండన్"కి ఎప్పుడు తిరిగి వెళ్ళారు?

(1) 1798

(2) 1812

(3) 1855

(4) 1817

**148.** దండనాధికారిగా, విద్యాసంఘ అధికారిగా ఎవరు పని చేశారు?

(1) డేవిడ్ బ్రౌన్

(2) సి.పి. బ్రౌన్

(3) వేమన

(4) ఎవరూ కారు

**149.** వేమన పద్యాల అనువాదం బ్రౌన్ చేత ఏ సంవత్సరంలో చేయబడింది?

(1) 1829

(2) 1844

(3) 1855

(4) 1812

**150.** "షేక్స్పియర్" నాటకమైన 'టెంపెస్ట్'లో ఎవరు మార్పులు చేశారు?

(1) డేవిడ్ బ్రౌన్

(2) సి.పి. బ్రౌన్

(3) పిడుపర్తి సోమనాథ కవి

(4) డ్రెడెన్

క్రింది సూచనలను జాగ్రత్తగా చదవండి :

1. వివిధ ప్రశ్నలకు సమాధానాలు ఎలా రాయాలనేది మీకు ఇవ్వబడిన బుక్‌లెట్‌లో వివరించటం జరిగింది. సమాధానాలు రాయటానికి ముందు జాగ్రత్తగా చదివి రాయండి.

2. ప్రతి ప్రశ్నకు నాలుగు జవాబులు ఇవ్వడమైనది. అందులో సరియైన జవాబును ఎన్నుకొని OMR జవాబు పత్రమందలి పేజీ–2 లో గల వృత్తాలలో ఒకదానిని మాత్రమే నలుపు/నీలి బాల్-పెన్నుతో నింపండి. ఒకసారి జవాబును ఎన్నుకొని వృత్తంలో నింపినచో దానిని మార్చుటకు వీలుండదు.

3. పరీక్షార్థి జవాబు పత్రాలను మడత పెట్టుటకాని, ఏ ఇతర గుర్తులు పెట్టుట కాని చేయరాదు. పరీక్షార్థి తన క్రమ సంఖ్యను కేటాయించిన స్థానంలో మాత్రమే రాయాలి. ఇంక ఎక్కడా రాయకూడదు.

4. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలను తగు జాగ్రత్తగా ఉపయోగించండి. ఎందుకంటే ఎట్టి పరిస్థితులలోను (పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రంలో గల సంఖ్య లేదా సంకేతంలో తేడా ఉంటే తప్ప) ఇంకోసారి మార్చి ఇవ్వబడదు.

5. హాజరీ పత్రములో గల మరియు పరీక్షా పుస్తకం/జవాబు పత్రాలలో ఇవ్వబడిన సంకేతం (కోడ్) మరియు సంఖ్యలను సరిచూసుకొని తప్పు లేకుండా రాయండి.

6. ఓ ఎమ్ ఆర్ సమాధాన పత్రంలోని కోడెడ్ సమాచారాన్ని ఒక యంత్రం పరిశీలిస్తుంది. అందువల్ల ఏ సమాచారాన్ని అసమగ్రంగా వదిలి వేయవద్దు. అలాగే ఆ సమాచారం అడ్మిట్ కార్డులో ఇవ్వబడిన సమాచారానికి భిన్నంగా వుండకూడదు.

7. పరీక్షార్థి పరీక్ష జరుగు హాలు లేక గదిలోనికి, ప్రవేశ పత్రము తప్ప మరియు ఏ ఇతర పాఠ్యాంశాలకు సంబంధించిన ముద్రిత లేదా చేతివ్రాతతో కూడిన కాగితాలు, కాగితపు ముక్కలు తేరాదు. పేజర్, మొబైల్ ఫోను మరియు సాంకేతిక పరమైన ఏ వస్తువునూ తీసుకొని వెళ్ళుటకు మరియు ఉపయోగించుటకు అనుమతి లేదు.

8. పరీక్ష హాలు/గదిలలోకి నిషేధించబడిన మొబైల్ ఫోన్లు, వైర్‌లెస్ సమాచార పరికరాలు (అవి స్విచ్–ఆఫ్ చేసినా కూడా) తీసుకొని రాకూడదు. దీన్ని అతిక్రమించటం అనేది పరీక్షలో అక్రమానికి పాల్పడటంగా పరిగణించబడుతుంది. అందుకు తగిన చర్య తీసుకొన్నబడుతుంది. ఆ చర్య పరీక్ష రద్దు చేయటం కూడా కావచ్చు.

9. గది పరీక్షా పర్యవేక్షకుడు, అనుమతి ప్రవేశపత్రాన్ని చూపమన్నపుడు పరీక్షార్థి తప్పక చూపించాలి.

10. కేంద్ర పరీక్షాధికారి లేదా పరీక్షా పర్యవేక్షకుని ప్రత్యేక అనుమతి లేనిదే పరీక్షార్థి, తను కూర్చున్న చోటు నుండి కదలకూడదు.

11. పరీక్షార్థి జవాబు పత్రాన్ని పూర్తిచేసి గది పరీక్షా పర్యవేక్షకునికి ఇచ్చి, రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేసిన తరువాతనే, పరీక్షా గదిని విడిచి వెళ్ళాలి. రెండవసారి హాజరు పట్టీలో సంతకం చేయకుండా వెళ్ళిన, అతడు జవాబు పత్రాన్ని ఇవ్వనట్లుగా భావించడం జరుగుతుంది. లేదా అతడు అనుచిత పద్ధతిలో ప్రవర్తించినట్లుగా భావించడం జరుగుతుంది.

12. ఎలక్ట్రానిక్/చేతితో ఉపయోగించు కాలిక్యులేటర్‌ను వాడుట నిషేధం.

13. బోర్డు విధించిన నియమ నిబంధనలకు అనువుగా పరీక్షార్థి పరీక్షా గదిలో మెలగవలసి ఉంటుంది. అనుచితంగా వర్తించిన వారిని శిక్షించు అధికారం బోర్డు నియమ నిబంధనలకు అనుగుణంగా ఉండును.

14. పరీక్షా పుస్తకం మరియు జవాబు పత్రాలలోని గల ఏ భాగాన్నీ ఎట్టి పరిస్థితులలోనూ వేరు చేయకూడదు.

15. పరీక్షార్థి పరీక్ష పూర్తయిన తరువాత, గదిని విడిచి వెళ్ళుటకు పూర్వం జవాబు పత్రాన్ని హాలు/గది పరీక్షా నిరీక్షణాధికారికి తప్పక ఇవ్వాలి. పరీక్షార్థి తనతో పాటు ఈ పరీక్షా పుస్తకాన్ని తీసుకొని వెళ్ళవచ్చును.

**निम्नलिखित निर्देशों को ध्यान से पढ़ें :**

1. जिस प्रकार से विभिन्न प्रश्नों के उत्तर दिए जाने हैं उसका वर्णन परीक्षा पुस्तिका में किया गया है, जिसे आप प्रश्नों का उत्तर देने से पहले ध्यान से पढ़ लें।
2. प्रत्येक प्रश्न के लिए दिए गए चार विकल्पों में से सही उत्तर के लिए OMR उत्तर-पत्र के **पृष्ठ-2** पर केवल एक वृत्त को ही पूरी तरह **काले/नीले बॉलपॉइंट पेन** से भरें। एक बार उत्तर अंकित करने के बाद उसे बदला नहीं जा सकता है।
3. परीक्षार्थी सुनिश्चित करें कि इस उत्तर-पत्र को मोड़ा न जाए एवं उस पर कोई अन्य निशान न लगाएँ। परीक्षार्थी अपना अनुक्रमांक उत्तर-पत्र में निर्धारित स्थान के अतिरिक्त अन्यत्र न लिखें।
4. परीक्षा पुस्तिका एवं उत्तर-पत्र का ध्यानपूर्वक प्रयोग करें, क्योंकि किसी भी परिस्थिति में (केवल परीक्षा पुस्तिका एवं उत्तर-पत्र के संकेत या संख्या में भिन्नता की स्थिति को छोड़कर) दूसरी परीक्षा पुस्तिका उपलब्ध नहीं करायी जाएगी।
5. परीक्षा पुस्तिका/उत्तर-पत्र में दिए गए परीक्षा पुस्तिका संकेत व संख्या को परीक्षार्थी सही तरीके से हाजिरी-पत्र में लिखें।
6. OMR उत्तर-पत्र में कोडित जानकारी को एक मशीन पढ़ेगी। इसलिए कोई भी सूचना अधूरी न छोड़ें और यह प्रवेश-पत्र में दी गई सूचना से भिन्न नहीं होनी चाहिए।
7. परीक्षार्थी द्वारा परीक्षा हॉल/कक्ष में प्रवेश-पत्र के सिवाय किसी प्रकार की पाठ्य-सामग्री, मुद्रित या हस्तलिखित, कागज की पर्चियाँ, पेजर, मोबाइल फोन, इलेक्ट्रॉनिक उपकरण या किसी अन्य प्रकार की सामग्री को ले जाने या उपयोग करने की अनुमति नहीं है।
8. मोबाइल फोन, बेतार संचार युक्तियाँ (स्विच ऑफ अवस्था में भी) और अन्य प्रतिबंधित वस्तुएँ परीक्षा हॉल/कक्ष में नहीं लाई जानी चाहिए। इस सूचना का पालन न होने पर इसे परीक्षा में अनुचित साधनों का प्रयोग माना जाएगा और उनके विरुद्ध कार्यवाही की जाएगी, परीक्षा रद्द करने सहित।
9. पूछे जाने पर प्रत्येक परीक्षार्थी, निरीक्षक को अपना प्रवेश-पत्र दिखाएँ।
10. केन्द्र अधीक्षक या निरीक्षक की विशेष अनुमति के बिना कोई परीक्षार्थी अपना स्थान न छोड़ें।
11. कार्यरत निरीक्षक को अपना उत्तर-पत्र दिए बिना एवं हाजिरी-पत्र पर दुबारा हस्ताक्षर किए बिना परीक्षार्थी परीक्षा हॉल/कक्ष नहीं छोड़ेंगे। यदि किसी परीक्षार्थी ने दूसरी बार हाजिरी-पत्र पर हस्ताक्षर नहीं किए, तो यह माना जाएगा कि उसने उत्तर-पत्र नहीं लौटाया है और यह अनुचित साधन का मामला माना जाएगा। **परीक्षार्थी अपने बाएँ हाथ के अँगूठे का निशान हाजिरी-पत्र में दिए गए स्थान पर अवश्य लगाएँ।**
12. इलेक्ट्रॉनिक/हस्तचालित परिकलक का उपयोग वर्जित है।
13. परीक्षा हॉल/कक्ष में आचरण के लिए परीक्षार्थी बोर्ड के सभी नियमों एवं विनियमों द्वारा नियमित हैं। अनुचित साधनों के सभी मामलों का फैसला बोर्ड के नियमों एवं विनियमों के अनुसार होगा।
14. किसी हालत में परीक्षा पुस्तिका और उत्तर-पत्र का कोई भाग अलग न करें।
15. **परीक्षा सम्पन्न होने पर, परीक्षार्थी हॉल/कक्ष छोड़ने से पूर्व उत्तर-पत्र निरीक्षक को अवश्य सौंप दें।** ***परीक्षार्थी अपने साथ इस परीक्षा पुस्तिका को ले जा सकते हैं।***

**READ THE FOLLOWING INSTRUCTIONS CAREFULLY :**

1. The manner in which the different questions are to be answered has been explained in the Test Booklet which you should read carefully before actually answering the questions.
2. Out of the four alternatives for each question, only one circle for the correct answer is to be darkened completely with **Black/Blue Ballpoint Pen** on **Side-2** of the OMR Answer Sheet. The answer once marked is not liable to be changed.
3. The candidates should ensure that the Answer Sheet is not folded. Do not make any stray marks on the Answer Sheet. Do not write your Roll No. anywhere else except in the specified space in the Answer Sheet.
4. Handle the Test Booklet and Answer Sheet with care, as under no circumstances (except for discrepancy in Test Booklet Code or Number and Answer Sheet Code or Number), another set will be provided.
5. The candidates will write the correct Test Booklet Code and Number as given in the Test Booklet/Answer Sheet in the Attendance Sheet.
6. A machine will read the coded information in the OMR Answer Sheet. Hence, no information should be left incomplete and it should not be different from the information given in the Admit Card.
7. Candidates are not allowed to carry any textual material, printed or written, bits of papers, pager, mobile phone, electronic device or any other material except the Admit Card inside the Examination Hall/Room.
8. Mobile phones, wireless communication devices (even in switched off mode) and the other banned items should not be brought in the Examination Halls/Rooms. Failing to comply with this instruction, it will be considered as using unfair means in the examination and action will be taken against them including cancellation of examination.
9. Each candidate must show on demand his/her Admit Card to the Invigilator.
10. No candidate, without special permission of the Centre Superintendent or Invigilator, should leave his/her seat.
11. The candidates should not leave the Examination Hall/Room without handing over their Answer Sheet to the Invigilator on duty and sign the Attendance Sheet twice. Cases where a candidate has not signed the Attendance Sheet second time will be deemed not to have handed over the Answer Sheet and dealt with as an unfair means case. **The candidates are also required to put their left hand THUMB impression in the space provided in the Attendance Sheet.**
12. Use of Electronic/Manual Calculator is prohibited.
13. The candidates are governed by all Rules and Regulations of the Board with regard to their conduct in the Examination Hall/Room. All cases of unfair means will be dealt with as per Rules and Regulations of the Board.
14. No part of the Test Booklet and Answer Sheet shall be detached under any circumstances.
15. **On completion of the test, the candidate must hand over the Answer Sheet to the Invigilator in the Hall/Room.** ***The candidates are allowed to take away this Test Booklet with them.***